
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 6 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ప్రజా ఉద్యమాలకు న్యాయవాదులు తోడ్పడాలి

ఎంఎల్‌సి లక్ష్మణరావు



మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రజాశక్తి-కావలి సమ సమాజ నిర్మాణం కోసం జరిగే ఉద్యమాలకు న్యాయవాదులు తమ వంతు సహకారం అందించాలని ఏపీ స్టేట్ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు అన్నారు. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ పన్నెండవ ద్వైవార్షిక జిల్లా మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ ఐదు ఏపీ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వివిధ జాతులు, కులాలు అభిరుచులు ఉన్న దేశం మనదని తెలిపారు. వారి అభిరుచులకి మతాలకి, కులాలకు అను కూలంగా ఆనాడు మేధావులు చట్టాలు చేశారని, వాటికి వ్యతిరేకంగా చట్టాలు తీసుకురావడం నేడు చాలా బాధాకరంగా ఉందన్నారు. ఫైల్ వైస్ ప్రెసిడెంట్ ఏపీ బివి రమణారెడ్డి స్టేట్ జనరల్ సెక్రెటరీ బలు నర్ర శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా జనరల్ సెక్రెటరీ ఎస్. అంకయ్య, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

ప్రజాపోరు యాత్ర : సిపిఎం



రూరల్ నియోజకవర్గంలో సాగుతున్న ప్రజా పోరు యాత్ర

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పోరు యాత్ర జరుగుతుందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఈనెల 2వ తేదీ నుంచి రూరల్ పరిధిలో జరుగుతున్న సిపిఎం ప్రజా పోరు యాత్ర శనివారం 4వ రోజు యాత్రను పొదలకూరు రోడ్డు సెంటర్ లో జెండా ఊపి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య హాజయ్యారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.అజయ్‌కుమార్ సంఘీభావంగా మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారాని సిపిఎం చేపట్టిన ఈ ప్రజా పోరు యాత్రకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గర పడితే కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలన్న ఆలోచనతో క్రిస్టియన్లపై, మైనార్టీలపై దాడులను ప్రోత్సహించి హిందువుల ఓట్లతో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దీనిని వామపక్ష పార్టీలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు నేటికి ప్రభుత్వం పరిహారం అందజే యలేదన్నారు. ఆ ప్రాంతంలో మునిగిపోయిన ప్రజానీకానికి ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయలేదన్నారు. స్థానికంగా ఉన్న సమస్యల్లో ప్రధానమైంది 30,40 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న వారందరికీ పట్టాలు పంపిణీ చేయాలన్నారు. ప్రజా పోరు యాత్ర సారాయి అంగడి సెంటర్, పద్మావతి సెంటర్, పెట్రోల్ బంకు, 33వ డివిజన్ పరిధిలోని నేతాజీనగర్, డైకస్‌రోడ్డు సెంటర్, 32వడివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ కాలనీ, ఎన్‌సిసి కాలనీ, వెంగళరావు నగర్, ఏ.బి బ్లాక్‌లు, తాతయ్యగుంట ప్రాంతాల్లో ఈ ప్రజా పోరు యాత్ర సాగింది.ఆ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, ఎం.డి అబ్దుల్ అజీజ్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, బి. నాగేశ్వర్ రెడ్డి, సిపిఎం, సిఐటియు నాయకులు, పార్టీ సానుభూతిపరులు ఉన్నారు.

నేటి నుంచి నగర నియోజకవర్గ పరిధిలో..



మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు

నెల్లూరు :నగర నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నేటి నుంచి 15వ తేదీ వరకు జరిగే సిపిఎం – ప్రజా పోరుయాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం బాలాజీ నగర్ లోని సిపిఎం నగర కమిటీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నగరంలో మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రెయినేజీ, వీధిలైట్లు వంటి కనీస సదుపాయాలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్లన్నీ గుంతల మయమై, వరదల సందర్భంలో ధ్వంసమైన రోడ్లను ఇప్పటి వరకూ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. పెన్నా నది ఒడ్డునే ఉన్న నగరానికి తాగేందుకు గుక్కెడు సురక్షిత మంచి నీటిని సరఫరా చేసే పరిస్థితి లేకుండా పోయిం దన్నారు. పెరిగిన నగర జనాభాకు అను గుణంగా మున్సిపల్ కార్మికులను పెంచకపోవడం వల్ల పారిశుద్ధ్యం డ్రైనేజీ సమస్య పరిష్కారం కాక దోమలు బెడద తీవ్రంగా ఉన్నదన్నారు. అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. జగనన్న లే అవుట్లలో నిర్మిస్తున్న ఇల్లు నాసిరకంగా నిర్మిస్తున్నారని, తక్షణమే వాటి మీద విచారణ జరిపించాలన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రజా పోరు యాత్రకు నగర ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. నేటి ఉదయం 54వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ నుండి ప్రజా పోరుయాత్ర ప్రారంభమ వుతుందని, ఆగస్టు 15 వరకు కొన సాగుతుందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు, షేక్.మస్తాన్ బి, పి. సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ పాల్గొన్నారు.

చంద్రబాబు సభ నేటికి వాయిదా

ఆలస్యమవ్వడమే కారణం - నిరుత్సాహపడ్డ కార్యకర్తలు, నేతలు



రూరల్ నియోజకవర్గ నేతలనుద్దేశించి మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, పక్కన ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం నేటికి వాయిదా పడింది. శనివారం సాయంత్రం 4.30నుంచి 6.30 గంటల మధ్యలో జరగాల్సిన సమావేశం బాబు రావడం ఆలస్యం కావడంతో శనివారం సభను రద్దు చేశారు. చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పలు జిల్లాలలో కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా శనివారం శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. కాళహస్తిలో జరిగిన సభ బహిరంగ సభ ముగిం చుకొని శనివారం మధ్యాహ్నమే నెల్లూరు నగరంలోని కస్తూర్బా గార్డెన్‌లో మేధావులు, సాగునీటి అను భవజ్ఞులు, మీడియా మిత్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పది నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు తరలొచ్చారు. రాత్రి 8,30గంటలకు కూడా నాయుడుపేటకు రాలేదు. ఆలస్యమవ్వడం కారణంగా సభను ఆదివారానికి వాయిదా వేశారు. ఆదివారం ఉదయం 9.30గంటలకు కస్తూరి దేవి గార్డెన్ లో శాసనమండలి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రకటించారు. సభ వాయిదా పడడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెనుతిరిగారు. రాత్రి పొద్దుపోయాక చంద్రబాబు నెల్లూరుకు చేరుకున్నారు.

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

ఐద్వా ఆధ్వర్యంలో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి-ముత్తుకూరు : మణిపూర్‌లో మహి ళలను వివస్త్రలను చేసి ఊరేగించిన వారిపై మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మస్తాన్‌బీ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక శ్రామిక భవనం నుంచి ర్యాలీగా బయల్దేరి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. భారతదేశం తలదించుకునే విధంగా మణిపూర్లో మారణ హోమం జరిగిం దన్నారు. మహిళలపై అత్యా చారాలు, దాడులు, హింసా త్మకమైన ఘటనలు చోటుచేసుకు న్నాయన్నారు. మహిళలను నగ్నంగా నడి వీధుల్లో ఊరేగిస్తూ సామూహిక అత్యాచారాలు చేస్తుంటే కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పకుండా గుడ్లప్పగిచ్చి చూస్తుందన్నారు. దేశ ప్రజానీకం మొత్తం ఆ దుర్మార్గాలను చూసి మహిళలకు రక్షణ ఎక్కడ ఉందని వాపోయారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మణిపూర్ లో ఆదివాసీలను, క్రిస్టియన్లను, ముస్లిములను అతి కిరాతకంగా దాడులు చేస్తూ హింసకు పాల్పడుతున్నారన్నారు. మైతీలు, కుకీలపై దాడులు చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా అక్కడ ముఖ్యమంత్రి బిజెపికి చెందిన వారై ఉండి ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉన్నారంటే ఈ దేశం ఎటు పోతుందో అని అన్నారు. కార్యక్ర మంలో సిఐటియు కష్ణపట్నం క్లస్టర్ కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి గోడ భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నక్క రాధయ్య, పాస్టర్ల సంఘం నాయకులు జాన్ పాస్టర్, ఉషారాణి రైతు సంఘం నాయకులు బ్రహ్మదేవి మోహన్ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ మస్తాన్, ముస్లిం సంఘం నాయకులు షేక్ సలాం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుంపల ఏడుకొండలు, అధ్యక్షులు ఆసాది మల్లమ్మ, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు, జెన్కో నాయకులు నాగరాజు, శ్యాంప్రసాద్, కెవిపిఎస్ నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

'ఇంటూరి'పై కేసు నమోదు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం పుంగనూరులో చంద్రబాబుపై దాడి ఘటనను నిరసిస్తూ ఎన్‌టిఆర్ విగ్రహం సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అక్కడ జంక్షన్ వద్ద మానవహారం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్టణంలో అమలులో ఉన్న 30 పోలీసు యాక్టును ఉల్లంఘించారని పోలీసులు కేసు పెట్టారు. నాగేశ్వరరావుతోపాటు మరికొంత మంది నాయకులపై కేసు నమోదు చేశారు.

ప్లే రూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చిన్నపిల్లల వార్డులో పిల్లలు ఆడుకునే ప్లే ఏరియా రూమును ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం రూములోని చిన్న పిల్లల ఆట వస్తు వులను ఆయన పరిశీలించారు. ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇస్కాల జ్యువెలరీ యజమాని ఇస్కాల ప్రతాప్ సహకారంతో వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు ప్లే ఏరియాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇస్కాల ప్రతాప్ ను అభినందించారు. ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శకుంతల, మాజీ సూపర్డెంట్ డాక్టర్ ఇంద్రాణి ఉన్నారు.

యాప్ ప్రారంభం



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ వారి శ్రీ వివేకా డిగ్రీ కళాశాలలో వెబ్‌సైట్ అండ్ ఆండ్రాయిడ్ యాప్ లాంచింగ్ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డిగ్రీ విద్యతోపా టుకాంపిటేటివ్ విద్యను నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని కోరారు. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు , కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు , డైరెక్టర్లు బెజవాడ నరేంద్ర , జీ బాల భాస్కర్ వివేకా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్బు రి వెంకటేశ్వర్లు , మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ 'మానుగుంట' ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : ఎవరి అనుమతితో కందుకూరు ఏరియా ఆసుపత్రిలో ప్లంబర్ నియామకం చేశారని ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమావేశం ఎంఎల్‌ఎ మహిధర్ రెడ్డి అద్యక్షతన శనివారం జరిగింది. అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలుకు చెందిని ప్లంబర్‌ను ఆ జిల్లా డిఎంహెచ్‌ఒ అధి కారంతో ఇక్కడ నియమించారా ? అని ఆయన ప్రశ్నించారు. ప్లంబర్ నియామక ఆర్డర్ కాపీ ఎవరు ఇవ్వాలని ఆయన అసుపత్రి అభివృద్ధి కమీటి సమావేశం బాధ్యులను ప్రశ్నించారు. జాబ్ నోటిఫికేషన్ ఎప్పుడు,ఎక్కడ ఇచ్చారు? ఆ ఉద్యోగ అర్హతలు ఏమిటి? ఉద్యోగ నియామకానికి అవలంభించినటువంటి విధి విధానాలు ఏమిటి ?ఇవన్నీ నిగ్గు తేల్చాలని అయన సూచించారు. అసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శకుంతల ఉన్నారు.

నేడు స్వాతంత్ర్య సమరయోధుల

చిత్రపట ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపట ప్రదర్శన ఆదివారం ఉదయం 10.30 నుంచి 11గంటల లోగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ రోణంకి కూర్మనాథ్ ప్రారంభిస్తారని ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ రఫీ, షేక్ రషీద్‌లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ చిత్ర పట ప్రదర్శన 6,7,8 ఉదయం 10 గంటలకు నుంచి రాత్రి 7వరకూ ఉంటుందన్నారు. స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన అమరవీరుల 350 వర్ణ చిత్రపటాల ప్రద ర్శనలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా జిల్లా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోలేమని ప్రస్తుత యువతకు, విద్యార్థులకు స్వాతంత్ర ఉద్యమం ఆనాటి పరిస్థితులను గుర్తు చేస్తూ ఈ చిత్రపట ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రదర్శన డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనను ప్రతి ఒక్కరూ ఉచితంగా చూడవచ్చు అని తెలిపారు. ష ప్రదర్శనకు ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ సహకారం అందిస్తున్నారన్నారు. మహా త్మాగాంధీ, నెహ్రూ, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్, బిస్మిల్, రాజ్ గురు, సుఖదేవ్, బేగం హజరత్ మహాల్ లాంటి ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు వారి ఫొటోలను ఈ పదర్శనలో చూడవచ్చని కుటుంబ సభ్యులందరూ వచ్చి ఈ ప్రదర్శనను చూడాలని కోరారు.

విద్యను వ్యాపారం చేయడం సరికాదు : ఎస్‌ఎఫ్‌ఐ



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మేలు చేస్తామని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా ఐదు మెడికల్ కాలేజీలో 700 సీట్లు భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతి స్తున్నామని, కానీ జిఓ నెం.108, 107,ని తీసుకువచ్చి విద్యార్థులను చదువుకు దూరం చేయడాన్ని తీవ్రంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం, శ్రీహర్ష పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం వారు ఇక్కడ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వైద్య విద్యకు సంబందించిన జి.ఒ నెం.108ని ఎస్‌ఎఫ్‌ఐ వ్యతిరేకిస్తుందన్నారు. వైద్యవిద్యను పూర్తిగా వ్యాపారం చేయదలుచుకుని ఈ జిఒను తెచ్చారా అని ప్రశ్నిచారు.ఈ జీఓలో తెలిపిన సెల్ఫ్ ఫైనాన్స్ విధానం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఇప్పటికే వైద్య విద్య పేదలకు అందుబాటులో లేదని ఈ జిఓ అమలు జరిగితే మధ్యతరగతి వారికి కూడా అందుబాటులో లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈజిఒలో 3క్యాటగిరీలుగా విభజించి ఎ).జెనరల్ క్యాటగిరీ బి). సెల్ఫ ఫైనల్స్ క్యాటగిరీ సి) ఎన్ ఆర్ ఐ క్యాటగిరీ 20లక్షలుగా వసూలు చేయనుందని తెలిపారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీలకు రిజర్వేషన్లు అమలయ్యే పరిస్థితులు ఇందులో కనిపించడంలేదన్నారు. ఈ విధంగా ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్ కాలేజీలకు తేడా ఉండదన్నారు. వైద్యవిద్యను వ్యాపారం చేయడమే లక్ష్యంగా ఈ జిఒను ప్రభుత్వం తెచ్చినట్లు ఉందని విమర్శించారు జీవో నెంబర్ 108, 107లో జనరల్ కేటగిరిలో 50శాతం పైగా మేనేజ్మెంట్ కోటగా గుర్తింపు చేయడానికి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ వెంటనే జీఓలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ, నరేంద్ర, కిరణ్, అశ్విన్, జిల్లా కమిటీ సభ్యులు, పవన్, వినయ్, సుకుమార్, కిరణ్, సుమంత్, ప్రియా పాల్గొన్నారు.

మహిళా శక్తిని నిరూపించాలి : టిడిపి



ఇంటింటా ప్రచారం చేస్తున్న పి నారాయణ, కోటంరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :మహిళలను గౌరవిం చుకోవడమే శ్రీ శక్తి ఉద్దేశమని, మహానాడులో చంద్రబాబు మహిళల కోసం ప్రత్యేకంగా మహాశక్తిని రూపొందించారని మాజీ మంత్రి పి.నారాయణ అన్నారు. శనివారం నగరంలో మహాశక్తి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరిగాయని, మహిళలు కష్టపడుతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్దపీట వేసే ఏకైక ప్రభుత్వం మనదే నన్నారు. తొలి మేనిఫెస్టోలోనే మహిళకు చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ప్రకటించారన్నారు. చదువుకునే పిల్లలకు సంవత్సరానికి రూ.15 వేలు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 2024లో టిడిపి ఖచ్చితంగా అధికారంలోకి వస్తుం దన్నారు. .మహిళలకు పథకాలు అందిస్తామన్నారు. మరి కొన్ని పథకాలను కూడా రూపొందిస్తామన్నారు. సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మలపూడిలో..నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొమ్మరపూడి గ్రామంలో శనివారం మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్ర మంలో నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకూ సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరుతాయన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికీ సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారమ న్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పి స్తామన్నారు. చదువుకొని ఉద్యోగం లేని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం వచ్చే వరకు "నిరుద్యోగ భృతి" పేరుతో నెలకు 3 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మీ అందరి చల్లని ఆశీస్సులతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును స్థానిక శాసనసభ్యుడుగా నాకు అవకాశం కల్పిస్తే మరింత మేలు చేసే దానికి కషి చేస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

తల్లిపాలు శ్రేయస్కరం



ఉలవపాడులో..

కందుకూరు :మూడేళ్లు నిండిన ప్రతి బిడ్డను సమీప అంగన్ వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఐసిడిఎస్ కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం 2 సెక్టార్ సూపర్ వైజర్ కె సునీత పేర్కొన్నారు. శర్మిష్ట సూచనల మేరకు శనివారం వలేటి వారిపాలెం మండలం కొండ సముద్రం గ్రామంలోని తల్లులకు తల్లిపాల పౌష్టికతపై అవగాహన కల్పిం చారు. సునీత మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు టిహెచ్‌ఆర్ డిస్ట్రిబ్యూషన్ ఈసిసిఈ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహిం చినట్లు చెప్పారు. తల్లిపాలే శ్రేయస్క రమన్నారు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం గోపాల్ రెడ్డి, అంగన్ వాడీ కార్యకర్తలు జి నాగేంద్ర శిరోమణి, టి శిరీష, యు ఉషారాణి, కళ్యాణి ఉన్నారు.

ఉలవపాడు :మండల పరిధి లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠ శాలల ప్రధానో పాధ్యాయులు, యాజ మాన్యాలతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా అవ గాహన సదస్సు నిర్వహిం చారు. ఎంపి డిఓ చెంచమ్మ, ఎంఇఒ ప్రసాదరావు, రమణయ్య ,కరేడు వైద్యాధికారి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. ఈనెల 10వ తేదీన జాతీయ నులి పురు గుల నిర్మూలన కార్యక్రమ దినోత్సవం నిర్వహిం చుకోవాలని ప్రసాదరావు తెలి పారు. వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడారు.

పొదలకూరు : మండలంలోని పులికల్లు, కనుపర్తి అంగన్వాడి కేంద్రాలలో శని వారం తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ అనురాధ పాల్గొని మాట్లాడారు. ఎఎన్ఎం పెంచల లక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి ఎస్.కె కరీమున్నీసా, మహిళా పోలీస్ సౌజన్య, అంగన్వాడీ టీచర్లు మాధవి, సుజాతమ్మ, నాగ మల్లేశ్వరి, తిరుపతమ్మ, పద్మ, ఆశ వర్కర్లు ఖాతి జాబి, యశోదమ్మ ఉన్నారు.

రేపు జాతీయ చేనేత దినోత్సవం

గాంధీ విగ్రహం వద్ద ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రేపు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత పరిశ్రమ స్థితిగతులను నెమరేసుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, ఎఐటియుసి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పముజుల హరి, ఎపి చేనేత కార్మిక సంఘం (ఎఐటియుసి) జిల్లా కార్యదర్శి కె.చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాడు ఈస్టిండియా కంపెనీ మిల్లు దుస్తులు నిషేధించి, స్వదేశ దుస్తులు వాడాల న్నారు. మహోద్యమం మహాత్మగాంధీ నాయకత్వంలో నడిపి స్వాతంత్ర్యం సంపాదించిన 75సంవత్సరాలలో నేడు చేనేత పరిశ్రమను దెబ్బతీసే చర్యలు పాలకులే చేపడుతున్నారన్నారు.చేనేతకు కేటాయించిన 11రకాల వస్త్రాలు ఫవర్‌లూంలో తయారు చేస్తుంటే వారికి అనేక రాయితీలు ఇచ్చి వారికి తోడ్పాటు ఇస్తున్నారన్నారు. చేనేత ఉత్పత్తులపై జిఎస్‌టి 22శాతం విధించి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. చేనేత కార్మికులు వృత్తి దెబ్బతిని అప్పులపాలై, ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురవుతున్నారన్నారు. చేనేత పరిశ్రమను పరిరక్షించి ఆదుకోవాలని కోరారు. చేనేతలందరూ ఐక్యంగా మహాత్మగాంధీ స్ఫూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గాంధీ విగ్రహం వద్ద జరిగే ధర్నాలో చేనేత కార్మికులు, చేనేత శ్రేయోభిలాషులు, ప్రజాతంత్ర వాదులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -వెంకటాచలం : రాష్ట్రంలో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, జరిగి రెండు నెలలు కావస్తున్నా వారికి ఇంతవరకు వారికి జీతాలు చెల్లించక పోవడం శోచనీయమని ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చేవూరు సుబ్బారావు పేర్కొన్నారు. జీతాల చెల్లింపు విషయంలో విద్యాశాఖ నిర్లక్ష్య ధోరణికి వ్యతి రేకంగా ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం వెంకటాచలం మండలం తహ శీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు పాల్గొని నిరసన తెలిపారు. ప్రభుత్వం జిఒ నెంబర్ 117 ని తీసుకొచ్చి ప్రాథమిక విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని విమ ర్శించారు.నాయకులు ఉదయభాస్కర్, మండల అధ్యక్షులు జె. నరసిం హాయ్య, ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సురేఖ, మాలకొండయ్య, సురేష్, శ్రీధర్, ఇందిర, అక్బర్ ఉన్నారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి హేయం

ప్రజాశక్తి-కందుకూరు:జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులను నిరుపయోగంగా మార్చడాన్ని నిరసిస్తూ టిడిపి జాతీయ అధ్యక్షులు , చంద్రబాబు నాయుడు చేపట్టిన యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు కాన్వాయ్ పై వైసిపి రౌడీ మూకలు రాళ్లదాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షుడు జడ రవీంద్రబాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలను చూడలేక తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవాలని జగన్ ప్రభుత్వంపై పోరుబాట పడితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాడులకు పురిగొల్పడం ఏమిటని ప్రశ్నించారు. చంద్ర బాబు పర్యటన సజావుగా సాగితే చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన అవినీతి , అక్రమాలు బయటపడతాయని అభద్రత భావంతో ఉన్నారన్నారు. పుంగనూరు ఘటనకు మంత్రి పెద్దిరెడ్డి కారకుడని, తక్షణమే ఆయన్ను అరెస్టు చేయాలని ఆయన రవీంద్రబాబు డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి

'ప్రకాశం' విద్యార్థిని శ్రావణి ఎంపిక



శ్రావణి

ప్రజాశక్తి-కందుకూరు :ఎన్.సి.సి గ్రూప్ హెడ్ క్వార్టర్స్‌లో గుంటూరు గ్రూప్ ఎన్.సి.సి వారిచే నిర్వహించబడిన లోకల్ ఇండిపెండెన్స్ డే క్యాంప్ (ఎల్ఐడిసి) ఇంటర్ గ్రూప్ క్యాడేట్ సెలక్షన్స్ లో "34ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి అండర్‌లో ఉన్నటువంటి 185 ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ ఎన్.సి.సి విద్యార్థిని సార్జెంట్ ఎస్ .శ్రావణి ఉత్తమ ప్రదర్శనను కనబరిచి ఆగస్టు 15న జరిగే ఇండిపెండెన్స్ డే పరేడ్ ఎన్ సి సి కంటింజెంట్‌లో పాల్గొనే స్థానాన్ని దక్కించుకున్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి వరుసగా రెండో సంవత్సరం తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎన్ సి సి కంటిజెంట్ లో ఉత్తమ ప్రదర్శనను కనబరిచి స్థానాన్ని దక్కించుకున్నారు. ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ యాజమాన్యం చదువుతోపాటు ఎన్‌సిసికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే విద్యార్థులు ఇలాంటి విజయాలను సాధించగలుగుతున్నారని ఎన్.సి.సి ఆఫీసర్ షేక్ హిమామ్ షా , సంతోష్ కుమార్ తెలిపారు. ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజి కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య , ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజి ఎన్ సి సి నిర్వాహకులు మీరావళి మాట్లాడారు. తమ విద్యార్థులు ప్రతిభను చూపించి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ కి అన్ని రంగాలలోనూ గుర్తింపు తీసుకొస్తున్న విద్యార్థులను చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎస్ .శ్రావణిని అభినందించారు..

'విఎస్‌యు'లో అవగాహన

ప్రజాశక్తి -వెంకటాచలం : నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీలో వర్షపు నీటిని వడిచిపట్టడంపై అవగాహన జరిగింది. శనివారం ఇంకుడు గుంతలు తవ్వడం .. మొక్కల నాటడంపై విద్యార్థులకు అవగాహన కోసం వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం పోటీలు, వర్షపు నీటిని వడిచి పట్టటం అంశంపై నాటకం ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ పి రామచంద్రారెడ్డి యువజన అధికారి ఆకుల మహేంద్రారెడ్డి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ్ శంకర్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వర్షపు నీటి ఆవశ్యకతనుగుర్తించాలన్నారు.

అంతిమ లక్ష్యం సోషలిజమే : సిపిఐ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సామాజిక వివక్షత అంటేనే కుల వివక్షత అని, తమ అంతిమ లక్ష్యం సోషలిజం అని ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో జిల్లా సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా శనివారం రెండవ రోజు దేశంలో ప్రజా సంఘాలు వాటి ఆవశ్యకతపై వెంకయ్య వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఒక్క భారతదేశంలోనే కులాలు ఉన్నాయని, ప్రపంచంలో ఎక్కడా కుల వ్యవస్థ లేవన్నారు. పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ పార్టీలను బలోపేతం చేసే విధంగా అన్ని ప్రజా సంఘాలు ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి యాచలం మధు, జిల్లా రైతు సంఘం కన్వీనర్ కన్వీనర్ షేక్ షాన్వాజ్, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, పెనుపల్లి పార్వతమ్మ, దుర్గాబాయి, ఆర్ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : మనబడి నాడు-నేడులో నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలను ఎపిఇడబ్ల్యుఐడిసి డిపార్ట్‌మెంట్ ఈఈ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. శనివారం శకునాలపల్లి, బండగానిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో జరుగుతున్న మనబడి నాడు-నేడు నూతన అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలను సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ చేయిస్తున్న రూఫ్ పనులను మెటీరియల్స్‌ను పరిశీలించి ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఖాదర్‌బాషా, సుభాషిణి, ఇంజనీరింగ్ సహాయకులు పవన్ కుమార్, షరీఫ్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు ఎక్కువ విస్తీర్ణం తీసుకోనేలా సిబ్బంది కృషి చేయాలని నెల్లూరు, తిరుపతి జిల్లాల రీజనల్ టెక్నికల్ కోఆర్డినేటర్ సిహెచ్.రవిచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బిట్-1 ఆర్‌బికెలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో ఆయన ప్రకృతి వ్యవసాయ ప్రణాళికలకు అనుగుణంగా ప్రగతి గురించి సిబ్బందితో నేరుగా రివ్యూ నిర్వహించారు. సిబ్బంది స్వంత ఫీల్డ్‌లో వేసిన పంటలు దేనికి, పద్ధతులు మోడల్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది స్వంత పొలంలో వేయిస్తున్న వివిధ రకాల పంటల మోడల్ నమూనాల గురించి సిబ్బందికి శిక్షణతో అవగాహన కల్పించారు. పొలంబడి నిర్వహించిన ప్లాట్‌లను సందర్శించి ఎస్‌సి కార్పొరేషన్ ఉద్యోగి, ఎస్-2 ఎస్ కృష్ణ రవిచంద్ర ప్రసాద్ దేశం మీదుగా ఎస్‌సి ఫార్మర్స్ యూనిట్ ఇన్‌ఛార్జులు సిబ్బందికి అందజేశారు. అనంతరం అప్పసముద్రం గ్రామంలో రామిరెడ్డి రైతు వీరేంద్ర, వెంకటేశ్వర్లు పొలంలో పంటలు చూసి రైతులు ఏటువంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించారు. రైతులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కె.రామమోహన్ రావు, ఎం.సురేష్, సుధారాణి, లక్ష్మమ్మ, యూనిట్ ఇన్‌ఛార్జులు రోషిణి, శిషోర్, కిరణ్, బాలిరెడ్డి రాజేశ్వరి, కుమారి, కృష్ణవేణి, రైతు శాస్త్రవేత్తలు, ఐసిఆర్‌పిలు, రైతులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ఆముదాలదిన్నెలో 'మహాశక్తి టీం' పర్యటన

ప్రజాశక్తి-కావలిరూరల్ : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు మహాశక్తి మహిళా టీం శనివారం రూరల్ మండలంలోని ఆముదాలదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలోని హరిజనవాడ, రామాలయం దేవాలయం సెంటర్, కొండస్వామి తదితర ప్రాంతాలలో పర్యటించారు. మహిళా శక్తి టీం గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం వారు మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మహిళ పట్టణ అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, అమర జ్యోతి, రావూరి రాధమ్మ, ఇందుపూరి బిక్షమ్మ, షేక్ హసీనా, ఆముదాలదిన్నె పంచాయతీ నాయకులు ఉప్పల మాలకొండయ్య, ఉప్పల నారాయణ, ఉప్పల దినేష్, షేక్ రఫీ, అహ్మద్, దాసు, జంపాని రమణయ్య, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-సంగం : స్థానిక సాయిరాం జూనియర్ కాలేజిలో ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు శనివారం రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు బైక్ నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాలు జరిగి కొంత మంది యువకులు చనిపోయారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి బిట్రగుంట : మండలం పరిధిలోని ఎస్‌సిపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకున్న లేట్, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలను శనివారం షెడ్యూల్ తెగల వారికి మండల ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, సర్పంచ్ ద్వారం వేంగమ్మ 14 మంది లబ్దిదారులకు అందజేశారు. ఆర్డిఓ ద్వారా తెప్పించి ఇవ్వడంలో కీలకపాత్ర వహించిన పంచాయతీ కార్యదర్శి రామకృష్ణను అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కానరాని నాడు-నేడు పనులు

ప్రజాశక్తి-కావలి : దళిత, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు చేపడతామని మోసం చేయడం జగనన్నకు తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సంక్షేమ హాస్టళ్ల కాంప్లెక్స్‌లో శిథిలావస్థలో ఉన్న హాస్టళ్ల వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్లి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రూ.1000 కోట్లతో దళిత గిరిజన సంక్షేమ హాస్టళ్లకు అభివృద్ధి చేపడతామని బాత్‌రూమ్‌లతో తలుపులు కిటికీలు ఆడపిల్లలకు బాత్‌రూమ్ వసతి కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు పనులు జరగలేదని తెలియజేశారు. ఎన్నికలు సమీపిస్తుండగా ఈ మూడు నెల్లలో సంక్షేమ హాస్టళ్లను ఎలా అభివృద్ధి చేయగలరని ప్రశ్నించారు. దళిత గిరిజనులను ఎందుకు మోసం చేస్తున్నారో అర్థం కావడం లేదని హాస్టళ్లను వెంటనే అభివృద్ధి చేయాలని కోరారు. ముక్కు మోహన్‌రావు, బ్రహ్మయ్య, ఏడుకొండలు, గోళ్ళ తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంజీవని ఆరోగ్య రథం సేవలు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని కొత్తూరు స్కూల్ వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు 'సంజీవని ఆరోగ్య రథం' ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ కూడిన వైద్య సేవలందించారు. 130 మంది గ్రామస్తులు డాక్టర్లను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. 110 మంది కంటి చూపు సమస్యలకుగాను మొత్తం 240మంది చికిత్స తీసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నాదెండ్లను కలిసిన అళహరి సుధాకర్

ప్రజాశక్తి-కావలి : పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, నాగబాబు సమక్షంలో శనివారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అభివృద్ధ సమావేశానికి పార్టీ ఆహ్వానం మేరకు కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మని వెంకట సుబ్బయ్య, పాల్గొన్నారు. తదుపరి నాదెండ్ల మనోహర్‌గారు అళహరి సుధాకర్, వెంకట సుబ్బయ్య మర్యాద పూర్వకంగా కలిసి, వారు తెనాలిలో ఎంఎల్ఎగా పోటీ చేస్తున్నారని పవన్‌కళ్యాణ్, ప్రకటించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం గురించి వివిధ విశారిద్దరు చేశారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని మహ్మదాపురంలో శనివారం పెద్దిరెడ్డిపల్లి సెక్టర్ అంగన్‌వాడీ సూపర్ వైజర్ కళావతి అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉదయగిరి సిడిపిఒ పద్మజ లావణ్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి బాలింత, గర్భిణులు, పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. దాంతో వ్యాధి నిరోధక శక్తి పెరగడమే కాకుండా రక్తహీనత లేకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి సెక్టర్ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సూపర్‌వైజర్ అధ్యక్షతన శనివారం బిజ్జంపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంఎస్‌కె.ఫజియ, అంగన్‌వాడీ కార్యకర్త ఎం.సౌభాగ్య లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి అనురాధ, ఎఎన్ఎం దేవి, ఆశ హజరత్తమ్మ, గర్భిణులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పద్మజ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించడం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, వ్యాధులు సోకవని, తల్లి ముర్రుపాలలో అన్ని పోషక విలువలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పిడిసిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, కస్తూరి, మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రాలు ఇస్లాంపేట, గాయత్రినగర్, జొన్నవాడసెంటర్ సంయుక్త కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ డాక్టర్ మనోహర్‌రెడ్డి మాట్లాడారు. డైరెక్టర్ కలువ తాతిరెడ్డి, ఎం.మాలకొండారెడ్డి, 2,3,4 సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు కల్పన, పవన కుమారి, శైలజ, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : కేశవరం గ్రామ సచివాలయం పరిధిలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు గర్భిణులు, బాలింతలకు అందజేశారు. ఉప సర్పంచ్ గణాధి రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శి రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా పోలీస్, మాజీ సర్పంచ్ లేటి సుధీర్, నాయకులు జి.రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని జగదేవిపేట కమ్యూనిటీ హాల్‌లో ఆటో కార్మికులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ముఖ్య అతిథులుగా ఆర్‌టిఒ అధికారులు ఎంఎస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డిలు విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటో కార్మికులు క్రమశిక్షణతో వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్సు పొల్యూషన్ సర్టిఫికెట్లు ఇన్సూరెన్స్ కాగితాలను ఫోర్సులో ఉంచుకోవాలని మద్యం సేవించి ఆటో నడపరాదని ఆటో కార్మికులకు సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరగటం చాలా అభినందనీయమని, ఇదే విధంగా అన్ని



సూచనలిస్తున్న అధికారులు

మండలాల్లో ఇలాంటి ఆటో కార్మికులను ఐక్యం చేయాలని సిఐటియు యూనియన్‌కు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు టివివి ప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాజా, ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర వర్తింపజేయాలని. ఈ చలానా రద్దు చేయాలని ఆర్‌టిఒ అధికారుల ఆదేశాల మేరకు ఎదురు వాహనాలకు ఇబ్బంది కలిగించే ఎల్ఇడి లైట్స్ తీసివేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా ట్రెజరర్ సిహెచ్ వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యుడు మనోహర్, తోటపల్లి గూడూరు మండల ఆటో యూనియన్ అధ్యక్షులు నాశీన పరశురామయ్య, ఇందుకూరుపేట ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు దయాసాగర్, వాసు గంగపట్నం ఆటో యూనియన్ నాయకులు మస్తానయ్య, ప్రతాప్, మైపాడు ఆటో యూనియన్ నాయకులు ప్రసాద్, అశోక్, మండల నాయకులు కోటేశ్వరరావు, కోనేటి వెంకన్న, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా రొట్టెల పండుగ

ప్రజాశక్తి-నెల్లూరు : మతసామరస్యానికి ప్రతీకైన రొట్టెల పండుగ జూలై 29వ తేదీ నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు స్థానిక భారాషాహిద్ దర్గా ఆవరణంలో వైభవంగా నిర్వహించారు. 5 రోజుల పాటు జరిగిన ఈ పండుగకు విదేశాల నుంచి సైతం భక్తులు హాజరయ్యారు. ఈ పండుగ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు పోలీసులు చేసిన కృషి జిల్లా అధికారులు అభినందించారు. ప్రతి ఏడాది ఈ పండుగకు సినీ ప్రముఖులు హాజరయ్యావారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హింస, దాడులను నిరసిస్తూ ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించిన మహిళా పోరు యాత్రకు నగరంలో, రూరల్ ప్రాంతంలో ఐద్వా కమిటీలు ఘనంగా ఆహ్వానం పలికాయి. ఈ మహిళా పోరుయాత్రలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హింసలను ఎదుర్కొనేందుకు మహిళా శక్తి ఏకం కావాలని పిలుపునిచ్చి మహిళలను చైతన్యపరిచే కార్యక్రమం నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలంటూ సిపిఎం నగర, రూరల్ కమిటీలు ప్రజాపోరుయాత్రను నగర, రూరల్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్నా యి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ఉపాధ్యాయకులకు బదిలీలు చేయడంతోపాటు, ప్రమోషన్లు ఇచ్చి ఉద్యోగోన్నతులు కల్పించింది. అయితే వీరందరికీ వేతనాలు అందజేయడం మాత్రం విస్మరించింది. ఈ సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టి తమ వేతన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాంటూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

వీక్షణం

సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో సర్వేను వలంటీర్లు త్వరితగతిన పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు ఎంపిడిఒ జి.మల్లికార్జునరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఈ సర్వేపై సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మల్లికార్జునరావు, ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ, ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో 5 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల మధ్య ఉండే ప్రతి ఒక్కరిని వలంటీర్లతో సర్వే చేయించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. పక్క రాష్ట్రాలకు వెళ్లినవారు చదువుతున్నారా లేదా అనే విషయం తెలుసుకొని నమోదు చేయాలని తెలిపారు. అనంతరం స్థానిక మెయిన్ పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు-నేడు ఫేస్-2 పనులను ఎన్‌జిఒ మస్తాన్ వారి పరిశీలించి వేగంగా పనులు పూర్తి చేయాలని నాణ్యతపై రాజీ పడేది లేదని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు ఎంపిపి తూమాటి సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : చేజర్ల మండలం, పులనీళ్లపల్లి అరుంధతీయవాడ మాతమ్మ జాతరకు చేజర్ల ఎంపిపి తుమాటి విజయభాస్కర్ రెడ్డి రూ.10 వేల సాయం అందించారు. శనివారం అరుంధతీయవాడవాసులు, జాతర నిర్వాహకులు విజయ భాస్కర్ రెడ్డిని చేజర్లలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులకు నగదును అందజేశారు. నిర్వాహకులు సబ్బు నాగభూషణం, సబ్బు నాగయ్య, తొండల ఆదినారాయణ, కొత్త ప్రసాద్, బొర్రా వెంకటసుబ్బమ్మ, తాటిపర్తి పెంచలయ్య, బైనేడు బుజ్జమ్మ, తదితరులున్నారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-సంగం : ప్రభుత్వ పాఠశాలల్లో యుటిఎఫ్ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.వి.శేషులు మండల నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అప్పగించడం సరికాదన్నారు. రెండు నెలలుగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, రేసలైజేషన్ పొందిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించలేదన్నారు. రోజుకొక యాప్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇబ్బందులను గురి చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని కొడవలూరు కాంప్లెక్స్, పివిఎన్ సత్రం కాంప్లెక్స్, సిఎస్‌పురం కాంప్లెక్స్ పాఠశాలల పరిధిలో శనివారం యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి చలపతి శర్మ, జిల్లా కార్యదర్శి షేక్ ఖాజావలి, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ పుట్టయ్య పి తిరుపాల్ మండల శాఖ షేక్ గౌస్ భాషా, కుటుంబ సంక్షేమ సంఘం జిల్లా బాధ్యులు షేక్ జమీర్ అహ్మద్, మండల శాఖ మహిళా కార్యదర్శి ఎ.కీర్తన, జిల్లా కౌన్సిలర్లు జి.నాగభూషణం, దినారి ప్రభాకర్, తాటిపర్తి వెంకటేశ్వర్లు, రవీంద్ర, శైలజ, తదితరులున్నారు.

మహాధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-మర్రిపాడు

తిరుపతిలో ఆగస్టు 7న ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు విద్యుత్ కార్మికులు పాల్గొనాలని శనివారం యుఇఇయు డివిజన్ అధ్యక్షులు విజయరామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ ఉపకేంద్రం వద్ద మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమ పాదయాత్రలో విద్యుత్ కార్మికుల సమస్యలపై చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రతి నాలుగు సంవత్సరాలకి ఒకసారి విద్యుత్ రంగంలో పిఆర్‌సి ఇవ్వాల్సి ఉందని దీనిని ప్రభుత్వం తుంగలో తొక్కి దాదాపు పదహారు నెలలుగా కాంట్రాక్టు కార్మికులు ఎదుగుబొదుగు లేకుండా చేస్తున్నారన్నారు. అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీనిచ్చారని ఆ హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని జె.ఎల్.ఎమ్ గ్రేడ్-2ను ఎస్‌పిడిసిఎల్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అలాగే మీటర్ రీడర్స్‌ను



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కంప్యూటర్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగుల పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో తిరుపతిలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండలం అధ్యక్షులు జి.శ్రీనివాసులు, వరికుంటపాడు సిఐటియు మండల అధ్యక్షులు రమణారెడ్డి, డివిజన్ నాయకులు చినబాబు, సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని సిండికేట్ ఫార్మర్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రైతులకు విశేష సేవలు అందిస్తామని నూతన చైర్మన్ సాన వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిండికేట్ ఫార్మర్ సొసైటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుండి వచ్చానని రైతు సమస్యలను పరిష్కరించేందుకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సహకారంతో సొసైటీని అభివృద్ధిలో నడిపిస్తానని తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలన, అనంతరం బ్యాంకు మేనేజర్ నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు తనకు పదవీకాలం ముగియడంతో వేరొకరికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో తన అనుమతి మేరకు సానా వేణుగోపాల్ రెడ్డిని ఆత్మకూరు సొసైటీ చైర్మన్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని



చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

తెలిపారు. అలాగే తన కోరిక మేరకు పట్టణంలోని వారికి సభ్యులుగా ఇవ్వాలని కోరడంతో వెంటనే ఆ రెండో సభ్యులను ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు సొసైటీ లాస్‌లో ఉందని అలాంటి సొసైటీని దాదాపు రూ.50లక్షల ఆదాయం తీసుకొచ్చానని తెలిపారు. ఈ నియోజకవర్గ రైతాంగానికి మెరుగైన సేవలు అందించినందుకు గర్వపడుతున్నానన్నారు. అనంతరం చైర్మన్‌లను కార్యవర్గ సభ్యులను శాలువాలు తప్పి పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపరెడ్డి సయ్యద్ జమీర్, సర్పంచులు మాముడూరు నరసింహులు, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం ఖూనీ : టిడిపి

ప్రజాశక్తి-సీతారామపురం

రాష్ట్రంలో వైసిపి పాలన వల్ల ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు మండిపడ్డారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పుంగనూరులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్, టిడిపి కార్యకర్తలపై వైసిపి నాయకుల దాడియే నిదర్శనమన్నారు. పుంగనూరులో టిడిపికి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఓటమి భయం పట్టుకుని ఇటువంటి హేయమైన చర్యలకు పాల్పడ్డాడని ఆయనకు రాబోయే ఎన్నికలలో ప్రజలే ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు ప్రజలకు సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలే గానీ వారి అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నాయకులు కార్యకర్తలపై దాడులకు దిగడం సమంజసం కాదన్నారు.

రమణయ్య కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని నాగులవరం గ్రామంలో గుండె సమస్యతో బాధ పడుతున్న పాలేటి రమణయ్యను శనివారం



కాంగ్రెస్ యువ నేస్తం వ్యవస్థాపకులు కాంట్రా సతీష్ నాయుడు వారి ఇంటి వద్దకు వెళ్లి వారికి మందులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబ సభ్యులకు ఆదరణగా ఉంటామని తెలిపారు. నాగులవరం గ్రామంలో నివసిస్తున్న తురిమెళ్ల సింహాద్రి తల్లి తురిమెళ్ల నారాయణమ్మ గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందగా వారి మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో కాంగ్రెస్ యువనేస్తం వ్యవస్థాపకుడు కాంట్రాక్ట్ సతీష్ నాయుడు మాట్లాడుతూ వతాటిచెట్లపాలెంలో 11వ తేదీన శుక్రవారం మెడికల్ క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ క్యాంప్‌లో హార్ట్, న్యూరో సర్జన్, ఐ సజన్, షుగర్, డెంటల్, గర్భకోశ వ్యాధి సంబంధించిన ప్రముఖ నిపుణులు డాక్టర్లు వస్తున్నారని రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తారని పేర్కొన్నారు. పిట్ల ప్రత్యూష, కుమార్ బాపట్ల వెంకటపతి, యువనేస్తం యువత తదితరులున్నారు.

రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి

పీర్ల పండుగ సందర్భంగా గుండం తొక్కుతూ ప్రమాదవశాత్తు గుండంలో పడి గాయపడిన ఖాదర్ బాషాకు ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. పాలూరు మాలకొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ట్రస్టు ద్వారా మున్ముందు మరింత సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మాల్యాద్రి గౌడ్ పాల్గొన్నారు.

టిడిపితోనే మహిళల అభివృద్ధి

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని యల్లాయపాలెం పంచాయతీ ఎన్‌టిఆర్ కాలనీలో శనివారం మహాశక్తి చైతన్య రథయాత్రను టీడీపీ మండల నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పాల్గొన్నారు. జుగుంట స్నేహలత, యాకచిరి వెంకటరమణమ్మ, కామేశ్వరమ్మ, కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి, రాజేంద్ర, వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మూలే పద్మజావినయ్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల మౌలిక వసతులు సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపిపి మూలే పద్మజావినయ్ రెడ్డి, జెడ్‌పిటిసి మోడీ శ్రీరామాంజనేయులు పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా నులిపురుగుల నిర్మూలన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసి జిల్లాలో గుర్తింపు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో తాగునీటి వైఎస్ఆర్ గృహాలు విద్యుత్ సమస్యతోపాటు పారిశుధ్యం మెరుగునకు జెడ్‌పిటిసి కోఆప్షన్‌లు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అధికారులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం 10వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, వైస్ ఎంపిపి మట్ల శాంతి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలె వినయ్ రెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మల్లికార్జున, తహశీల్దారు జగదీష్ బాబు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఎఒ రేణుకా, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, మండల కోఆప్షన్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి రూరల్ : 10వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో దానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ వెంకటసుబ్బయ్య-2 మాట్లాడుతూ 10వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పాఠశాలల్లో చదువుకునే ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలు నిండిన పిల్లలందరికీ మందులు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం మండల పరిధిలోని ఉపాధ్యాయులకు, మెడికల్ సిబ్బందికి ఈ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-1 గోవిందయ్య, మండల పరిధిలోని పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : నేషనల్ డీ వార్మింగ్ డేను 10వ తేదీన జరుపుతున్న నేపథ్యంలో శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు, వైద్యాధికారిణి ఏ.స్వప్న ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల సిబ్బందికి ఆల్‌బైండోజల్ టాబ్లెట్స్ అందించారు. మండలంలోని 44 పాఠశాలలు, 40 అంగన్‌వాడీ కేంద్రాలలోని 4258 మంది పిల్లలందరికీ ఆల్‌బైండోజల్ టాబ్లెట్స్ వంద శాతం వేయాలని, ఎవరైనా మిగిలిన పిల్లలు ఉంటే వారికి 17వ తేదీన తప్పక ఇవ్వాలన్నారు. ఈఎన్‌డిడి ప్రోగ్రాం వల్ల పిల్లలకు రక్త హీనత రాకుండా, అనారోగ్య బారిన పడి చదువు మీద శ్రద్ధ లోపించడాన్ని నివారించవచ్చన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు, పలు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

7న రైతుల ధర్నా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సిపిఐ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై 7వ తేదీన విజయవాడలో తలపెట్టనున్న రైతుల ధర్నా కార్యక్రమానికి పిలుపునిస్తూ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరుపాలెం సెంటర్ వద్ద వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ షాన్వాజ్, పట్టణకార్యకర్తలు హాజరయ్యారు.

జెబి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-కావలి

కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థి వై.బాలాజీ రాష్ట్రంలో 15న జరుగనున్న పరేడ్‌కు ఎంపికయ్యాడు. ఈ ఎంపికపై కళాశాల యాజమాన్యం రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వి.అదిశేషారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు బాలాజీని అభినందించారు.

చుక్కల దుప్పి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కదిరినాయుడుపల్లి సమీపంలో చుక్కల దుప్పి మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతం నుండి నీటికోసం గ్రామాలోకి వచ్చిన దుప్పిని వీధి కుక్కలు గాయపరచగా తీవ్రంగా రక్తస్రావం కావడంతో మృతి చెందిందన్నారు. అనంతరం దుప్పిని అటవీ సిబ్బంది ఖననం చేశారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-బిట్రగుంట

అల్లూరు మండలం ఇసుకపల్లి గ్రామపంచాయతీలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి పాల్గొని ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన కార్యక్రమం ప్రజల సమస్యను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం పెట్టిందన్నారు. ఈ కార్యక్రమం 158 రోజు ఈ గ్రామంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, సర్పంచి, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వివరిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నిర్వహించారు. చామదల గ్రామంతో పాటు ఎస్సీ, ఎస్టీ కాలనీలలో, వేణుగోపాలపురంలో కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పలుకూరి సీతారామమ్మ, ఎంపిటిసి పసుపులేటి అమరావతి, చామదల సచివాలయాల కన్వీనర్ వంటేరు చిన్న లక్ష్మీనరసారెడ్డి గ్రామ నాయకులు పసుపులేటి ప్రసాదుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవూరు జనార్ధన్ రెడ్డి, కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, జలదంకి సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, గ్రామ కార్యదర్శి బుజ్జమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, వ్యవసాయ అధికారిని శైలజ, ఎపిఒ శ్యామల, హౌసింగ్ ఏఈ ప్రసాద్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.